# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 26, డిసెంబర్ 2023 పేజీలు - 8




# బిఎస్‌పి నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ యేకుల రాజారావు

దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల స్వగ్రామం దేవరకొండ పట్టణానికి చెందిన యేకుల రాజారావుని (రిటైర్డ్ డిగ్రి లెక్చరర్) బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) నల్లగొండ జిల్లా అధ్యక్షు నిగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ నియమించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ కి అదేవిధంగా రాష్ట్ర అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో నల్లగొండ జిల్లాలో ప్రజా సమస్యల పైన పోరాటం చేసి పరిష్కారం దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.అదేవిధంగా నల్లగొండ జిల్లాలో పెండింగ్లో ఉన్నటువంటి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలన్నారు. ఇప్పుడున్న పాలకపక్షం నిరుద్యోగుల సమస్యలను గుర్తించి ఉద్యోగం నోటిఫికేషన్ల

మిగతా 2లో

# సేవకి మారు పేరు క్రైస్తవులు

– మంత్రి కోమటిరెడ్డి





*నల్లగొండ జిల్లా బ్యూరో*

నల్లగొండ పట్టణంలో గడియారం సెంటర్ చర్చిలో ఆదివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన ఏసు క్రీస్తు జీవితం నేటికీ అందరికీ ఆదర్శప్రాయం. శత్రువుని కూడా ప్రేమించే గొప్ప మనసు గలవారు క్రైస్తవులు. ఈ చర్చితో దాదాపు 30 సంవత్సరాల అనుబంధం ఉంది. మీ ప్రార్థనల వల్ల సోనియా గాంధీ కల సాకారం అయ్యి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కరోనా సమయంలో చనిపోయిన పాస్టర్ రాజు ఆత్మ శాంతించాలి. ప్రజలందరూ శాంతి మార్గంలో పయనించాలి. క్రైస్తవ సోమరులందరికి మరొకసారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పి అపూర్వరావు, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మున్సిపల్ చెర్మన్ అబ్బగోని రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైఎంసిఎ ప్రెసిడెంట్ విలియమ్స్, సిఎస్ఎస్‌టిబిసి ప్రెసిడెంట్ క్రిష్టోఫర్, పలు వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కథలే జీవితాన్ని తీర్చిదిద్దుతాయి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



*నల్లగొండ జిల్లా బ్యూరో*

కథలే మానవుల జీవితాలను తీర్చిదిద్దుతాయని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం నాడు నల్లగొండ జిల్లా కేంద్రంలో రచయిత, ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రాసిన బంతిపూలు బాలల కథలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాల్యంలో కథలను చదవడం ద్వారా నైతిక విలువలు పెంపొందించుకోవడమే కాకుండా భవిష్యత్తులో మంచి విలువలు గల పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ఇటువంటి పుస్తకాలను పాఠశాల గ్రంథాయాలలో పిల్లలచే చదివించాలని సూచించారు. ఈ సందర్భంగా రచయిత బుచ్చిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, జిల్లా ఎస్పీ అపూర్వరావు కూడా పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం ఉదయం పాత గుట్ట చౌరస్తాలో యాదగిరిగుట్ట పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పప్పు కుమార్ బల్మికి నివాసము జనగాం అనే వ్యక్తి టీవీఎస్ పైన వస్తుండగా ఆపి తనిఖీ చేయగా అతని దగ్గర సుమారు 129 గ్రాముల గంజాయి దొరికింది. అతనిని ప్రశ్నించగా గంజాయి అమ్మటానికి వచ్చిన అని తెలిపినాడు. పోలీసులు కేసు నమోదు చేసి అతన్ని రిమాండ్‌కి తరలించారు.



# బెల్ట్ షాపులు లేని నియోజకవర్గంగా చూడడమే నా ముందున్న ధ్యేయం : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## క్యాంప్ కార్యాలయంలో ప్రాహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

## బెల్టు షాపులను మూసివేసే బాధ్యత దగ్గరుండి చూసుకోవాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే

మునుగోడు, మేజర్‌న్యూస్ : బెల్ట్ షాపులు లేని నియోజకవర్గంగా చూడడమే నా ముందున్న ధ్యేయం అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తన వ్యక్తి గత క్యాంప్ కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గంలో బెల్టు షాపుల మూసివేతపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు. నియోజకవర్గ వ్యాప్తంగా బెల్టు షాపులను మూసివేసే బాధ్యత దగ్గరుండి చూసుకోవాలని అధికారులకు సూచించినారు. ఎవరైనా వినని పక్షంలో కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడొద్దు అని వారికి సూచించారు. మీకు అన్ని రకాలుగా సహకరిస్తానని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐలు, ఎస్ఐలు కానిస్టేబుల్‌లు పాల్గొన్నారు.



# ఎంఆర్‌సీల ఆన్‌లైన్..!

## ప్రతీ సెంటర్‌కు 6 కంప్యూటర్లు, 1 ప్రింటర్

## ఎప్పటికప్పుడు వివరాల నమోదుకు అవకాశం

## రెండు మూడు రోజుల్లో అందుబాటులోకి

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. విధ్యాశాఖ కార్యాలయాల్లో వసతులు కూడా సమకూరుస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల రిసోర్స్ సెంటర్ల (ఎంఆర్‌సీ)లో ఆన్ లైన్ సేవలు అందుబాటులోకి తీసుకోచ్చింది.జిల్లాలో 21 మండలా లకు సంబందించి 6 కంప్యూటర్లు, 1 ప్రింటరను సమకూర్చుతోంది. విధ్యార్థుల వివరాల నమోదు, పాఠశాల లోని సౌకర్యాలు, టీచర్ల వేలనాల బిల్లులతో పాటు మధ్యా హ్న భోజనం తయారు చేసే వారి వివరాలు నమోదు చేసేందుకు ఇన్నాళ్లు సీఆర్‌పీ (క్లస్టర్ రిసోర్స్ పర్సన్) ఇబ్బంది ఎదుర్కోంటున్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోని రాష్ట్ర ప్రభుత్వం కంప్యూటర్లు సమకూర్చింది. (ఎంఆర్‌సీ) మండల వనరుల కేంద్రంలో కంప్యూటర్లను అందుబాటులోకి ఉంచటం ద్వారా క్షేత్రస్థాయిలో పాఠశాల వివరాలను నమోదు చేసే సమయంలో ఇబ్బందులు తప్పనున్నాయి. ప్రస్తుతం కంప్యూటర్లను సిద్ధం చేసేందుకు వైరింగ్ చేస్తున్నారు. జిల్లాలోని 31 మండలాల్లోని ఒక్కో ఎంఆర్‌సీకి 6 కంప్యూటర్లు, ఒక ప్రింటర్‌కు రూ.4,34,860 కేబుళ్లు, ర్యాక్‌లకు రూ.47,090, బ్యాకప్ బ్యాటరీలకు 70,740 వెచ్చించినట్లు చెబుతున్నారు. మెత్తం జిల్లాలో రూ.1,71,33,390 నిధులు కేటాయించగా ఇంటర్‌నెట్ కూడా సమకూర్చితే రెండు మూడు రొజుల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

*సమగ్ర సమాచారం నమోదు.(మండల విధ్యాధికారి నాగయ్య)*

రాష్ట్ర ప్రభుత్వం ఎంఆర్‌సీలకు 6 కంప్యూటర్‌లు, 1 ప్రింటర్‌ను అందిస్తుంది. దీని వల్ల మండలంలోని పాఠశాలలకు సంబందించ సమగ్ర సమాచారాన్ని నమోదు చేయవచ్చు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీటిని వేగవంతంగా అందుబాటులోని తీసుకురానున్నాం.



సూర్య


# ఘనంగా తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారులు తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజ్ 44వ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.కేకు కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుగులొతు జైపాల్ నాయక్,శివకోటి, సోమేశ్వర్, ఉపేందర్,ఆచారి, రవి, రాము, ప్రసన్న కుమార్, శ్రీను, వెంకన్న నాయక్,నరేష్ , శ్రీకాంత్, బాలాజీ, నాగరాజు, సుధాకర్, జయరావు, గ్రామస్తులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

***శాలిగౌరారం :*** తెలంగాణ ఉద్యమ కారుడు ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్



తాడోజు శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద , పెర్క కొండారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు తాడోజు ఆచారి, పెర్క కొండారం మాజీ ఎంపీటీసీ తాడోజు జయమ్మ ఆచారి, జిల్లా నాయకులు పర్వతం వెంకటాచారి, గజ్జి రవి, గిరిగాని వీరేంధర్, ఈశ్వర్, తోట శ్రీనివాస్ చారి, సింగరి శ్రీనివాస్, లక్ష్మణ చారి, గుండా కోటీశ్వరయ్య, ఆకవరం శ్రీనివాస చారి తదితరులు పాలొన్నారు.

***మోత్కూర్ :*** ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకలు తాడోజు శ్రీకాంత్ రాజు



జన్మదినోత్సవం ను పురస్కరించకొని సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఎలిమినేటి జహంగీర్, కల్వల నర్సింహా, గౌరవ అధ్యక్షులు దబ్బేటి సోంబాబు, మండల అధ్యక్షులు కురిమేటి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ 47వ జన్మదిన వేడుకలను ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షులు అంబటి రాములు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి రాములు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో పేద ప్రజలకు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్‌లు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కావాలని కొంతమంది స్వార్ధ నాయకులు శ్రీకాంత్ రాజు పై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేసినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పలు మండలాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి రానున్న రోజుల్లో చైర్మన్ అన్ని మండలాల్లో తిరుగుతూ జరిగిన సంఘటన పై మీడియా ముందుకు రానున్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ నియోజకవర్గ సభ్యులు గుగులోత్ జైపాల్ నాయక్, వాసం అభిలాష్, అంబటి ప్రసన్న, శ్రీనివాస్, జయకృష్ణ రామకృష్ణ, వెంకటేష్ అశోక్, యశ్వంత్ అప్పి, సుమన్ నాగు మోహన్ సుధాకర్ తల్లాడ శ్రీను, మా శెట్టి వెంకన్న గట్టు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహనికి నివాళులు అర్పించిన మొగులయ్య



నకిరేకల్, మేజర్‌న్యూస్ ః నకిరేకల్ మండలం నర్సింహపురం గ్రామానికి చెందిన చిట్టిమళ్ల శంకర్ సొమవారం అనారొగ్య కారణంలో మృతి చెందాడు. శంకర్ ప్రసుతం భారతీయ జనతా పార్టీ నకిరేకల్ మండల ఉపాధ్యక్షుడు పనిచేస్తున్నారు. మృతి విషయం తెలుసుకున్న బీజేపి నకిరేకల్ నియోజక వర్గ ఇంచార్జి నకిరేకంటి మొగులయ్య మృత దేహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వెంకన్న, అనిత, శ్రీనివాస్ రెడ్డి, గోపి, సైదులు, నాగయ్య, శివ, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న నడిగూడేం మండల సర్వసభ్య సమావేశం



నడిగూడేం, మేజర్‌న్యూస్ : నడిగూడేం మండల సర్వ సభ్య సమావేశం ఈ నెల 27న మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.డి ఇమాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అథిధిగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ హాజరు కాన్నుట్లు తెలిపారు. గౌరవ సభ్యులు ,అధికారులు సకాలం లో హాజరు కావాలని ఆయన కోరారు.

# టీజీఎల్‌ఏ కోశాధికారిగా పిడమర్తి ఉపేందర్

## గ్రామస్తుల హర్షం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ అధ్యాపకుల సంఘం కోశాధికారిగా గణపవరం గ్రామానికి చెందిన పిడమర్తి ఉపేందర్ ఎన్నికయ్యారు. ఆయన ఎంపిక పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పిడమర్తి గాంధీ, రాంబాబు, శ్రీను, నాగరాజు, సంజీవ్ గాంధీ, సతీష్, లక్ష్మయ్య, రోశయ్య, ప్రసాద్, నాగరాజు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# బిఎస్‌పి నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ యేకుల రాజారావు

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయాల న్నారు. బిఎస్పీ పార్టీని బలోపేతం చేస్తామని ఆనాడు బహుజన సమాజ్ పార్టీని ఏ ఆలోచనతోటి అయితే నిర్మాణం చేశారు కన్సీరాహ ఆ కాన్సిరాం ఆలోచన మేరకు పనిచేసి ఆలోచనలని ప్రజల్లోకి తీసుకెళ్లి బహుజన రాజ్యం సాధించే దిశగా నేను బిఎస్‌పి ని ప్రజల్లోకి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గడపగడపకు తీసుకెళ్లి రాబోయే రోజుల్లో నల్లగొండ జిల్లాలో బహుజన సమాజ్ పార్టీ జెండా ఎగురరవేయడమే లక్ష్యం గా పని చేస్తామన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# సమసమాజ స్థాపనకు యువత నడుం బిగించాలి:జిట్టా నగేష్



చిట్యాల, మేజర్‌న్యూస్ : సమాజంలో కుల వ్యవస్థను పెంచి పోషించే మను ధర్మ శాస్త్రమును యువత దగ్ధం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యల మండల కేంద్రంలో సోమవారం కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్ర ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనాన్ని రూపుమాపాలని డా. బి.ఆర్ అంబేద్కర్ 1927 సం.లో మనస్మూర్తి గ్రంధాన్ని వేలాది మందితో కలిసి దానం చేశారని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వ హయాంలో దేశంలో కులాల మధ్య అంతర్యాయాలు ఏర్పడి కుల వివక్షత పెరిగి మహిళలపై దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు పెరుగుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. మనుధర్మ శాస్త్రం వల్లనే భారత దేశంలో వేల సంవత్సరాలుగా సాటి మనిషిని మనిషిగా చూడని సమాజం ఏర్పడిందని సమసమాజ స్థాపనకు యువత నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుడిసె లక్ష్మినారాయణ, సీఐటీయూ నాయకులు ఏళ్ల మారయ్య, సిలివేరు యాదయ్య, కాంగ్రెస్ నాయకులు బోడ శ్రీను, గంగారపు గణేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట లింగయ్య, స్వామి, బిక్షం, కూనూరు శంకర్, నాగిళ్ళ నరేష్, నర్సింహా, వెంకన్న పాల్గొన్నారు.

# బస్సు, బైక్‌ని ఢీ కొట్టిన లారీ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లింగాల గ్రామ ఎక్స్ రోడ్డు వద్ద బైక్ ను, ఆర్టిసి బస్సును కారును ఢీ కొన్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఖదీర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట నుండి మిర్యాలగూడ వైపుగా వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న కారుకు పక్కనుండి తగిలించి దాన్ని తప్పించబోయి లింగాల ఎక్స్ రోడ్డు వద్ద పాసింజర్లను దింపేందుకు ఆగిన బస్సును, దాని వెనకే ఉన్న బైక్‌ను వెనుక నుండి గుద్దింది. కాగా హుజూర్‌నగర్‌కు చెందిన బైక్ ప్రయాణికులు చల్ల నవీన్ వెనక నుండి అతివేగంగా వస్తున్న లారీని గమనించి తన మిత్రుడు షన్నుతో పక్కకు దూకడంతో స్వల్ప గాయాలయ్యి పేను ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకపోగా కార్, బైక్, బస్సులకు ఆస్తి నష్టం వాటిల్లింది.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెదనేమిల గ్రామానికి చెందిన చిప్పలపల్లి అభినయ్‌కి ఐఐటి ముంబైలో ప్రథమ సంవత్సరం చదువుతుండడంతో కాలేజీ ఫీజుకు డబ్బులు లేకపోవడంతో దాతలు ముందుకు వచ్చి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని మాధ్యమాల్లో పెట్టడంతో స్పందించిన నూతనకల్ ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి సోమవారం ఆ విద్యార్థికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారికి విద్యార్థి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రారంభం కానున్న ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 28.12.2023 నుండి 06.01.2024. (సెలవు దినాలు మినహాయించి) వరకు గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా గ్రామసభలు నిర్వహించ నున్నట్లు తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతిరోజు తహసిల్దార్ అధ్యక్షతన 2 గ్రామాలు, ఎంపీడీవో అధ్యక్షతన రెండు గ్రామాల చొప్పున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించి ప్రతి కుటుంబం నుండి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ అభివృద్ధి పథకముల కై దరఖాస్తులు స్వీకరించ బడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం రూపొందించిన నమూనాలో మాత్ర మే దరఖా స్తును లబ్ధిదారులు ఆయా గ్రామాలకు కేటాయించిన షెడ్యూలు ప్రకారం తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను దరఖాస్తు ఫామ్ తో తప్పకుండా జత చేసి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరా మండల విద్యాధికారి రాములు నాయక్ వైద్యాధికారి ఆశ్రిత, వ్యవసాయ అధికారి మురళి బాబు, ఏపిఎం కరుణాకర్, ఏపీఓ శ్రీరాములు, అంగన్వాడి సూపర్వైజర్లు, అన్ని శాఖల ఏఈలు, పశువైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# మేము పాలకులం కాదు మీ సేవకులం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మేము పాలకులం కాదు మీ సేవకులం అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మునుగోడు మండల కేంద్రం లోని కమ్మగూడెం జీసస్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను శాసనసభ్యుని కాను మీ కుటుంబ సభ్యుడనని తెలిపారు. మీకు ఏ సమస్య వచ్చినా 24 గంటలు నా ఇంటి తలుపులు తీసే ఉంటాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్ద లు, క్రైస్తవ మతస్తులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముది రాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పాల్వాయి చెన్నా రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ అన్వర్,సాగర్ల లింగస్వామి, పాల్వాయి జితేందర్ రెడ్డి, బొల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

నూతనకల్, మేజర్‌న్యూస్ : దొంగతనం కేసులో నిందితుడిని పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక ఎస్ఐ సిహెచ్.నరేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన మొగుళ్ళ వెంకన్న ఈనెల 25వ తేదీ రాత్రి మండల కేంద్రంలోని శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ఉండిని పగల కొట్టి అందులో ఉన్న డబ్బులను దొంగలించడంతో సోమవారం ఎర్రబాడు ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా నిందితుడు బస్టాండ్లో ఉండగా పోలీస్ వారిని చూసి అనుమానస్పదముగా ఉండి పారిపోవుటకు ప్రయత్నం చేయగా అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని ఎస్ఐ తెలిపారు.అతని వద్ద నుండి నగదు 2541 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ కేసును సూర్యాపేట డిఎస్పి నాగభూషణం,తుంగతుర్తి సీఐ బ్రహ్మమురారి పర్యవేక్షణలో ఎస్ఐ నరేష్, మల్లయ్య, నరేష్, శ్రీనివాస్, మల్సూర్‌లను డి.ఎస్.పి అభినందించారు.

# జన్మదిన వేడుకలో చిన్నారిని ఆశీర్వదించిన కేటీఆర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలం లోని చలిమెడ గ్రామానికి చెందిన ప్రజా ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ కుమారుడు పగిళ్ల సుందరయ్య నాలుగవ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కేటీఆర్ చేతుల మీదిగా ఆ కేక్ కట్ చేయించి కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పగిళ్ల సతీష్ మాట్లాడుతూ నా కుమారునికి ఆశీర్వదించిన కేటీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదగి రిగుట్ట మండలం యాదగిరిపల్లిలో, ఆలేరు పట్టణంలో మూడుచర్చిల్లో గుండ్లగూ డెం, కొలనుపాకలో, గుండాల మండలం అనంతరం గ్రామం, ఆత్మకూరు మండ లంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ కరుణ వంటి మార్గాలు అనుసరణీయమని అన్నారు. ప్రేమ, కరుణ, శాంతి దయ కలిగిఉండాలనే ఏసయ్య ఆశీర్వాదం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజల పై ఉండాల ని వేడుకున్నారు. ఏసుప్రభువు ఆశీస్సులతో ఆలేరు ప్రజలు దినదిన అభివృద్ధి చెందాలని కోరారు. ప్రభుత్వ తోర్పాటుతో చర్చిల అభివృద్ధికి కృషి చేస్తామని బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు క్రిస్టియన్ సోదరా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ఉత్సవ సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవా రం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేప ట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్ర నామార్చన నిర్వహించారు. అనుబం ధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, నిర్వహించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కు టుంబ సమేతంగా దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ సలహాదారులు దేవులపల్లి అమర్.

# అన్నదానం అభినందనీయం

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాయపూడి వెంకటనారాయణ



కోదాడ, మేజర్ న్యూస్ : అన్నదానం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. హుజూర్ నగర్ రోడ్డులో స్వర్గీయ గాలి రమేష్ నాయుడు జ్ఞాపకార్థం గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్నిధానంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తమ మనుమడు నాగ ఉమా యశ్వన్ జన్మదినం సందర్భంగా అన్నదానం చేసినట్లు వివరించారు. ఓరుగంటి కిట్టు, కంచుకొమ్ములశంకర్, సీతారాంసింగ్, రంగారావు పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎం, ఆశా వర్కర్ల జీతాలు వెంటనే విడుదల చేయాలి : సిపిఐ



నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ బేసిక్ మీద పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల, ఆశా వర్కర్ల జీతాలు వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నేరేడుచర్ల ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్నతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యూలర్ చేయాలని, ఆశా వర్కర్లకు ప్రతినెల మొదటి తారీఖున జీతాలు అందించాలని కోరారు. ప్రజలకు క్షేత్రస్థాయిలో వైద్యం అందించాలని 2007 వ సంవత్సరంలో సెకండ్ ఎఎన్ఎంలను ప్రభుత్వం నియమించిదని, కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తున్న వైద్య అవసరాలకు వీరు ఎంతగానో ఉపయోగపడు తున్నారని అన్నారు. శిశువులకు, గర్భిణీ స్త్రీలకు టీకాలు వేయడంలోనూ, ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ చేయడంలోనూ, 400 రకాల కార్యక్రమాల్లోనూ, 32 రకాల ఆన్లైన్ విధుల్లోనూ పాలుపంచుకుంటున్నారని అన్నారు.

# వామపక్షాలు ప్రజా సమస్యలపై కలిసికట్టుగా పోరాడాలి

## ఎల్‌బిఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర కన్వీనర్ బడే అజయ్ కుమార్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : వామపక్ష బహుజన ఫ్రంట్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో 3వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఎల్ బి ఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర కన్వీనర్ బడే. అజయ్ కుమార్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. అనంతరం మను ధర్మ శాస్త్రాన్ని దగ్ధం చేయడం జరిగినది . ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. వామపక్షాలు ప్రజా సమస్యలపై కలిసికట్టుగా పోరా డాలని అన్నారు. క్యాపిటలిజం, బ్రాహ్మణిజం నశించాలి అన్నారు.ఈ కార్యక్రమం లో ఎల్‌బిఎఫ్ రాష్ట్ర కన్వీనర్స్ కర్నే సురేందర్, కందుల ఆంజనేయులు, వడ్డేపల్లి. యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు లింగస్వామి, వంగూరి శ్రీనివాస్, బడుగు నరసింహ, పుడుత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలు





చండూర్, మేజర్‌న్యూస్ : పట్టణ బిజేపి ఆధ్వర్యంలో మన భారత మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. దీని సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వేరేశం పట్టణ ప్రధాన కార్యదర్శులు తడకమళ్ల శ్రీధర్, పందుల సత్యం గౌడ్, మాజీ యంపిటిసి రవిరాల శ్రీను, సింగల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, భూతరాజు దేవదాస్, కళ్లెం సుఖేందర్ రెడ్డి, పులకరం నాగరాజు, మాదగోని స్వామి, తోకల రవీందర్, జిల్లా బీజెవైయం ఉపాధ్యక్షులు పేర్ల గణేష్, పగిళ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** భారత మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారి వాజ్‌పేయి జన్మదినం



సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రం బీజేపీ కార్యాలయంలో వాజపేయి చిత్రపటానికి బీజేపీ నాయకలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అటల్ జీ ఒక ఆదర్శం, అధికారం కంటే ఆదర్శాలు గొప్పవని నిరూపించిన త్యాగశీలి, అడ్డొస్తే అణుబాంబుల చూపించే ధీశాలి, పాకిస్తాన్ గడ్డమీద మూడు రంగుల జెండా పాతి, పగోడికి ప్రాణభిక్ష పెట్టి, గెలవడం అంటే చంపడం కాదు ఓడించి వదిలె ఒప్పుకోను పరాజయం, కొత్త దారి నా ధ్యేయం, కాలం తలరాతను చెరిపేస్తా, సరికొత్త గీతాన్ని పాడేస్తా అంటూ దేశ తలరాతని మార్చి, ఎంతో మంది యువకులకు స్ఫూర్తిగా నిలిచిన మాజీ భారత ప్రధాని, అజాత శత్రువు శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి అన్నారు. నేటి యూవత్ అటల్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, భానోత్ నరేందర్ నాయక్, ఏడుముళ్ళ ఆంజనేయులు, మేకల పండు, షేక్ చంద్, తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి గౌ:శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రములో ఉన్న ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ అటల్ జి నేర్పిన భావజాలం, దేశం పట్ల, రాజ్యాంగ వ్యవస్థల పట్ల మీ నిబద్ధత మమ్మల్ని నిరంతరం ముందుకు నడిపిస్తాయి. ఉంటే ఉంటాం పోతేపోతాం పోయేముందు దేశానికి ఇంత మంచే చేసి పోతాం అంటు మాలో స్ఫూర్తి నింపిన కవిత మూర్తి, భారత మాజీ ప్రధాని, భారత రత్న శ్రీ అటల్ .బిహారీ వాజపేయి అన్నారు .ఆ మహానుభావునికి ఆశయాలకు అనుగుణంగా మేము ముందుకు సాగుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుకుడపు



రామకృష్ణ, వెన్నం శేఖర్, జాంగిర్, మాసనీ సైదులు, బొడ్డు మహేష్, నూనె లక్ష్మయ్య, రాపర్తి సతీష్, శివర్ల నగేష్, గడ్డి మహేందర్, బినమోని లింగం, రాము తదితరులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న గ్రహీత



అటల్ బీహారి వాజ్‌పాయ్ జయంతి కార్యక్రమాన్ని నిజంగా నిర్వహించారు. కొండ మల్లేపల్లి బీజేపీ మండల అధ్యక్షులు బొడిగే సాంబ శివగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని లాలునాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించగ ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కేతావత్ లాలు నాయక్ పాల్గొని భారతరత్న మాజీ ప్రధాని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేతావత్ లాలు నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లాలు నాయక్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి అనేక రకాలుగా దేశ ప్రజలకు సేవలందించి మార్గదర్శిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ, వనం జగదీశ్వర్, చెనగోని శివగౌడ్, జితేందర్, మండల ఉపాధ్యక్షులు కుంభం యాదగిరి గౌడ్, పాక నగేష్, జంగిటి మల్లేష్, రామావత్ అంజినాయక్, భరత్, గోపి, వెంకటేశ్వర్లు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** సోమవారం అటల్ బిహారీ వాజ్‌పేయ్ 99వ జయంతి



కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని గౌరాయపల్లి గ్రామంలో 1981లో జిన్నా రామ్ రెడ్డి (సర్పంచ్ గౌరయపల్లి) ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ గ్రామపంచాయతీ భవనం ప్రారంభించుకోవడం జరిగింది. వాజ్‌పేయ్ ఈ ప్రాంతాన్ని నడయాడిన ప్రాంతంగా మేము ప్రేరణతో వారి జయంతి కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు ఆధ్వర్యంలో వారి ఫౌండేషన్ ద్వారా వాజ్‌పేయి జయంతి రోజున ప్రతి పేదవారికి ఇంటికి వాటర్ క్యాన్‌ను పంపిణీ చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వాజ్‌పేయ్ గొప్ప దార్శనికుడు పరిపాలన దక్షకుడు భారతరత్న అయినటువంటి వాజ్‌పేయ్ పేరు ఉంటేనే ఆ రోజుల్లో పార్లమెంటులో విపక్షాల గుండెలు గుబెలుమనే విధంగా వారి యొక్క మాటలు చలోక్తుల ద్వారా ప్రజలను అటు పార్లమెంట్ సభ్యులను ఆకట్టుకునే విధంగా వారు మాట్లాడేది మరి పరిపాలన కూడా ఆ విధంగానే ముందుకు సాగింది పేదవారికి ఏం కావాలో పేదవారు ఏం కోరుకుంటారో ఆ విధంగా పాలన అందించడంలో వాజ్పేయి సఫలీకృతులయ్యారు. ఈ భారతదేశాన్ని ముందుకు తీసుకు పోయడం జరిగింది. ఈ భారతదేశాన్ని నేడు ప్రపంచంలో అగ్రగామిగా ఉంచడం కోసం కృషి చేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో మేమంతా పని చేస్తున్నామంటే వారి ఇచ్చినటువంటి ప్రేరణ వారు ఇచ్చినటువంటి స్ఫూర్తి మమ్మల్ని ముందుకు నడిపిస్తుందని వారన్నారు ఎన్నికలు భారతదేశ ముఖచిత్రంలో నరేంద్ర మోడీ లేకుండా ఉండదు కాబట్టి మరోసారి నరేంద్ర మోడీని మనం ఆ పీఠం పైన చూడాలంటే అందరం భారతీయ జనతాపార్టీ నరేంద్ర మోడీ గుర్తు ఐన కమలం గుర్తుకు ఓటేసి ఇక్కడ పార్లమెంటేరియన్ గెలిపిస్తే అక్కడ నరేంద్ర మోడీ ఈ భారతదేశాన్ని ముందుకు నడిపించడంలో సఫలీకృతులు అవుతారు కాబట్టి ఆ విధంగా ప్రజలందరూ కూడా గౌరవపల్లి గ్రామ పెద్దలందరూ కూడా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.వీ ఫౌండేషన్ ద్వారా ప్రతి ఇంటికి వాటర్ క్యాన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ సభా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పివి శ్యాంసుందర్ రావు బిజెపి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దలు పడాల శ్రీనివాస్, దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, వట్టిపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఉత్కూరి అశోక్ గౌడ్, రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు నాయకులు పెద్దలు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమనిర్వాహకులు గుంటిపెల్లి సత్యనారాయణ, జిన్న రాంరెడ్డి, పెద్ద కుమారుడు జిన్నా కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కల్లెం శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కాదురి అచ్చయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, గౌరయపల్లి భూత అధ్యక్షులు బరిగే యాకుబ్, పోశెట్టి ఆలేరు నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు గౌరయపల్లి ప్రజలందరూ కూడా పెద్ద ఎత్తున కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

**రామన్నపేట :** మండలం కేంద్రంలో మాజీ భారత ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పాయి జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్థానికం సుభాష్ సెంటర్ వద్ద అటల్ బిహారీ వాజపేయి చిత్రపాటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నకిరేకల్



నియోజకవర్గం ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వనం అంజయ్య. బిజేపీ మండల ప్రధాన కార్యదర్శి శానాగొండ మల్లిఖార్జున్ చారి, బిజెవైఎం మండల అధ్యక్షులు అక్కినేపల్లి సైదులు, బాండ మధుకర్ రెడ్డి, నకిరేకంటి సుదర్శన్, ముత్యాల స్వామి, అంతటి వెంకటేష్, ముగ్గు నర్సింహా, బట్టే రమేష్, నోముల శ్రీనివాస్, గోపాగోని ధర్మరాజు, బైరాబోయిన రమేష్, కాలేరు రామకృష్ణ, అజయ్, నోముల సుదర్శన్, నకిరేకంటి శంకర్ పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

## అయ్యప్ప మాలాధారణ భక్తులకు అన్నదానం





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తులకు ఆలయంలో గుర్రంపొడి మండలం మొండికానిగూడెం సర్పంచ్ దుండిగల పద్మ వెంకటేశ్వర్లుతో పాటు బత్తుల యశోద శ్రీనివాస్ దంపతులు తమ సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దంపతులకు అయ్యప్ప మాలధారణ గురుస్వాములు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, గురు స్వామి, గణేష్ స్వామి, జనార్దన్ స్వామి, నగేష్ స్వామి, దుండిగల్ అశోక్ మాధవి దంపతులు తోపాటు పలువురు మాలాధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సుదర్శన హోమం

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి మండలం గోపలాయపల్లి గ్రామం పరిధిలో కొండపై నెలకొన్న స్వయంభూ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామివారి దేవస్థానంలో రోహిణి నక్షత్రమును పురస్కరించుకుని సోమవారం రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ సుదర్శన హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ హోమం కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి పలువురు దంపతులు పాల్గొన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు పాస్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు దివ్య సందేశాన్ని భక్తులకు అందజేశారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి జానకి ఏసయ్య, బి కోటయ్య, జగ్గు నాయక్, సోమపంగు నాగేశ్వరరావు, శ్రీనివాస్, మోజెస్, కళ్యాణ్, మౌనిక, మేరమ్మ, శారా, రాంబాబు, సీత, భాగ్యశ్రీ, ఉమ పాల్గొన్నారు.

**దుస్తులు పంపిణీ**

ఫెయిత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పాస్టర్ ఏసయ్య చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుదాస్, మోజెస్, అజయా నంద్, రామకృష్ణ, రాంబాబు, స్టీఫెన్, గురునాధ్ పాల్గొన్నారు.

**కోదాడ రూరల్ :** తొగర్రాయి చర్చిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆర్ఎంపీ





ఉయ్యాల లింగయ్య దంపతుల ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. పాస్టర్ మీసాల ఆనందరావు, యలమర్తి వెంకటరత్నం, యలమర్తి గురవయ్య, చడపంగు వెంకటి, యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు, చడపంగు రవికుమార్, మంద రమేష్, యలమర్తి నగేష్, కొండపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలలో సోమవారం



ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. శాలిగౌరారంలోని ప్రేయర్ పవర్ చర్చిలో ఫాధర్ తాందారి సీయోన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రార్ధనలో శాలిగౌరారం ఎస్ఐ ఉప్పల సంతోష్ పాల్గోని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, సింగ ల్ విండో వైస్ చైర్మన్ సీఎం రెడ్డి, కూరం లింగయ్య, వెంకన్న, పుల్గూరి దేవేందర్, నరిగే నర్సింహ, కడారి అంజయ్య, బంటు బీరప్ప, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**చివ్వెంల :** మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు, ఖాసీంపేట బేతెస్థ ప్రార్థన మందిరం నందు సోమవారం బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ(హెప్సిబా) ఆధ్వర్యంలో ఘనంగా క్రీస్తు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ న్యాయవాది గుడపురి వెంకటేశ్వర్ రావు, ఏజిపి సూర్యాపేట,



డా. ఊర రాంమూర్తి యాదవ్‌లు పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచిపెట్టారు. 100 మంది వితంతు, వృద్ధ క్రైస్తవులకు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. బిషప్ డా దుర్గం ప్రభాకర్ క్రైస్తవ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా బిలియండ్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుల అనీ,క్రైస్తవ కేలండర్లో అడ్వెంట్ పశ్చిమ క్రైస్తవం లేక నేటివిటీ తూర్పు క్రైస్తవం ఉపవాస దినాల తర్వాత వచ్చే క్రిస్మస్, క్రిస్మస్ టైడ్ చారిత్రకంగా పశ్చిమాన పన్నెండు రోజుల పాటు ఉండే పండుగరోజులు ఇవి, పన్నెండవ రోజు రాత్రికి ఇవి తారాస్థాయికి చేరుకుంటాయి అని పిలిచే సీజన్ ఆరంభంగా నిలుస్తుంది, కొత్త నిబంధనలోని సంప్రదాయక క్రిస్మస్ కథనం ప్రకారం, యేసు క్రీస్తు ప్రభువు జనన విధానం మరియు కనడానికి కనీసం సత్రంలో స్థలం లేదు, ప్రసవం అయిన తరువాత పశువులఅల తొట్టిలో పరుడబెట్టారు. అప్పుడు దేవుని దూత మొదటిగా వారి కొరకు రక్షకుడు పుట్టాడని తెలియజేస్తుంది. ఆ తరువాత తూర్పు దేశ జ్ఞానులు యేసుని ద ర్శించి, బంగారం, సాంబ్రాణి, బోలము తో క్రీస్తును ఆరాధించి వెళ్లారు. దేవదూతలు ఈ విషయాన్ని పశువుల కాపరులకు చెప్పగా, వారు సమాచారం మిగిలిన వారికి చెప్పారు. దేవుడు మానవ రూపంలో మానవజాతి పాపాలను తొలగించడానికి భూమిపైకి వచ్చాడన్న కారణంగానే క్రిస్మస్ జరుపుకోవాలని, అదే క్రిస్మస్ పండుగకు ప్రధాన ఉద్దేశంగా ఉండాలని సిద్ధాంతం, వివిధ దేశాల్లో క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించే వేడుకల్లో కొన్ని క్రైస్తవ పూర్వపు పద్ధతులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్చ్ బిషప్ ఎం. పి.హెచ్. హెచ్ మోజెస్, పల్లెటి సైమన్ రాజు, వాస సాగర్, యాదవెల్లి యేసుపాదం, మీసా తీతు, బాబు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

**నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలో పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా




నిర్వహించారు. నకిరేకల్ మండలంలోని గోరెంక లపల్లి గ్రామంలో మరియు పట్టణంలోని 6వ వార్డులో గల చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గోని కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ అందరిని ప్రేమించాలి, శాంతి మార్గంలోని నడవాలి, సేవాభావంతో మెలగాలి అన్న క్రీస్తు భోదనలు అందరికి ఆచరణనీయం అన్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** క్రిస్మస్ వేడుకలను చిట్యాల పట్టణంలోని చర్చిలలో ఘనంగా నిర్వహిం



చారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో కవనెంట్ చర్చిలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాలుగోని కేక్ కట్చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాస్టర్‌లు ఏసుక్రీస్తు జననం, బైబిల్‌లోని సందేశాలను వినిపించారు.మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ శాంతి స్వరూపుడైన ఏసు క్రీస్తు బాటలో నడవాలని, క్రీస్తు ప్రపంచ శాంతి సమాధానం కోసం మనలో ఒకడిగా జన్మించినట్లు బైబిల్ లో ఉందన్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, మరియు చర్చి ఫాదర్ సామెల్, పందిరి రాజు, శ్రీను, సాంబయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో క్రిస్మస్ పండుగ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం యేసు క్రీస్తు వృత్తాంతాన్ని తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో ఆయా గ్రామాల చర్చిల ఫాదర్ లు తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** క్రైస్తవులకు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీపీ యలక



బిందు నరేందర్ రెడ్డి అన్నారు.దివారం మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మోతె,నడిగూడేం, మునగాల మండలాల పాస్టర్ల కు ఏర్పాటు చేసిన ప్రభుత్వ క్రిస్మస్ విందు,బట్టల పంపిణీ లో ఆమే ముఖ్య అధిధిగా పాల్గొని మాట్లాడారు.పాస్టర్ల లను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆర్ సూర్య నారాయణ, తహసిల్దార్‌లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

**హాలియా :** క్రిస్మస్ అంటే ప్రేమ, ఓర్పు, సహనానికి ప్రతీకని సూర్యనారాయణ



పాస్టర్ అన్నారు. హాలియాలో సోమవారం మందిరంలో కేకును కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క మానవుడు ఓర్పుతో సహనాన్ని పాటిస్తూ ప్రేమ బావాన్ని కలిగి ఉండి సమాజ సుఖ సంతోషాలకు బాసటగా నిలువాలని ఉద్భోదించారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు నాగార్జునసాగర్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**యాదగిరిగుట్ట :** ప్రేమ, కరుణ, క్షమా గుణాలను తన జీవిత సందేశంగా



మానవాళికి సేవలు అందించిన ఏసుక్రీస్తు జీవితం ఆదర్శనీయమని ఫాదర్ హైజాక్ అబ్రహం, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్‌లు అన్నారు. సోమవారం వంగపల్లి గాస్పల్ చర్చిలో ఏసుక్రీస్తు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి అభిమానులను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మించిన పర్వదినాన్ని క్రిస్మస్ గా మనమందరం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏసు క్రీస్తు భోదించిన శాంతి, సహనం, ఔదార్యం సర్వదా ఆచరణీయమని, ప్రతి మనిషికి ఎంతో కొంత పరోపకార గుణం ఉండాలని క్రైస్తవం బోధిస్తుందని వారు తెలిపారు. ఈ క్రిస్మస్ పర్వదినాన దేశంలోని ప్రజలందరూ శాంతి, సౌభాగ్యాలతో, ఆరోగ్యంగా ఉండాలని వారు కోరుతూ ప్రార్ధనలు చేసారు. భారత పౌరులందరికీ ఏసు క్రీస్తు జయంతి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రార్ధనలు, బైబిల్ పఠనం, ఏసు క్రీస్తు భోదించిన కీర్తనలు పాడారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ గాస్ఫల్ చర్చి బాధ్యులు ఇంజ పద్మ స్టీఫెన్, ఇంజ సోని, ఫాదర్ వద్దిగళ్ళ దాసు, ఏసు క్రీస్తు అభిమానులు ఫౌల్, ప్రేమ్, విజయ, సునంద, డానియల్, సాల్మన్, డి.నర్సింహ, జే.అయిలయ్య, ఎం.ఉపేందర్, ఏసు క్రీస్తు అభిమానులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** సీయోను సువార్త సంఘం రామన్నపేటలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవుడు మానవుడిగా జన్మించి సమస్త మానవాళికి రక్షణను అందించడమే యేసు క్రీస్తు జన్మ ఉద్దేశమని ప్రత్యేక క్రిస్మస్ సందేశంలో స్థానిక




సంఘ కాపరి రెవరెండ్ రేపాల ప్రకాష్ గుప్తా అందించారు. ఈ వేడుకలలో సంఘ పెద్దలు మేరీ జాన్, స్తోత్రమ్మ, అధ్యక్షులు ప్రభు వర కుమార్, కార్యదర్శి జేఎస్ మార్టిన్, కోశాధికారి అబ్రహం కుమార్, హిజ్కియా, కృష్ణమూర్తి, బి.డేవిడ్, ఎస్ ప్రతాప్ కుమార్, ఎస్.ప్రేమ్ కుమార్, ఏ.వరప్రసాద్, సిల్వకుమార్, ప్రసన్న కుమార్, ప్రవీణ్ కుమార్, పూరెశేఖర్, తెల్ల ప్రసాద్, సువర్ణ వాణి, మరియమ్మ, జానకమ్మ, సుజాత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

**ఐజీయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు....** మండల కేంద్రంలోని ఐజీయంలో యోబ్రోన్ చర్చలో మండలంలోని ఎన్నాలం, పల్లివాడ, కక్కిరేణి, సూరారం, దూబ్బాక, మునిపంపుల, నిధానపల్లి గ్రామాలలోని చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చర్చి ఫస్టర్లు యోసు క్రీస్తు పేర ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓబేద్ మీసాల్, జాన్ ప్రసాద్, బదె బిక్షం, జోసెఫ్, శ్రీనివాస్, మేడి గణేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంటినెంటల్ హాస్పిటల్ లో ఘనంగా ఆటా హెల్త్ సెమినార్





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : మనిషి జీవన ప్రమాణాలు పెంచేది వైద్యం, ఆరోగ్యమైనని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. అమెరికా తెలుగు అసోసియేషన్(ఆటా), కాంటినెంటల్ హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహించిన ఆటా హెల్త్ సెమినార్ కు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖ వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ గవర్నమెంట్ అంబాసిడర్ డా. చింతపల్లి రాజశేఖర్ మాట్లాడుతూ అమెరికాలో తెలుగు వారి కోసం పోరాడుతున్న సంస్థగా ఆటా మొదటి స్థానంలో నిలుస్తుంది అని అన్నారు. ఆటా ఆధ్వర్యంలో వైద్య పరంగా ఇలాంటి సెమినార్ ను నిర్వహించడం అభినందనీయం అన్నారు. అలాగే అమెరికాలో స్థిరపడ్డ కానీ తమను పెంచి పెద్ద చేసిన తెలుగు రాష్ట్రాలలో సేవ కార్యక్రమాలతో తమ వంతు పాత్ర పోషించడం మంచి విషయం అన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృ ఎద్ధిలో ఆటా పాలుపంచు కొని అమెరికాకు వెళ్ళే విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేని మాట్లాడుతూ పౌరుల ప్రాథమిక హక్కు వైద్యం, ఆరోగ్యమని అన్నారు. మా ఆటా ప్రాధాన్యతల్లో వైద్యం, ఆరోగ్యమే ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. మా ఆటా సేవ కార్యక్రమాల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న కార్యక్రమాల్లో వైద్యం, ఆరోగ్యానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. కాంటిమెంటల్ హాస్పిటల్ చైర్మెన్ డా. గురువా రెడ్డి మాట్లాడుతూమనిషి ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం, దేశం ఆరోగ్యంగా ఉంటుంది అన్నారు. ఆటా తో ఈ కార్యక్రమం చేయడం తమకు గర్వంగా వుందన్నారు.

# ఘనంగా శ్రీ రామజన్మ భూమి అక్షింతల వితరణ, కళశాల పూజ

హయత్ నగర్ మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ విజయశ్రీ కాలనీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం శ్రీ రామజన్మ భూమి అక్షితల వితరణ, కళశాల పూజలు నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ నామస్మరణలతో పాటలు పాడుతూ వివిధ ప్రాంతాల దేవాలయాలకు వాటిని తీసుకెళ్లనున్నామని కార్పొరేటర్ తెలిపారు. శ్రీ రామ జన్మభూమికి నిధి అందించిన భక్తులకు ప్రత్యేక కృా ఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ నాయకులు, వివిధ కాలనీల సంక్షేమ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అక్షింతల శోభాయాత్ర



కాప్రా, మేజర్‌న్యూస్ : శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట కుషాయిగూడ నగర్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ రామ జన్మభూమి అక్షంతల శోభ యాత్ర ను సోమవారం ఉదయం కుషాయిగూడ శ్రీ శివంజనేయ స్వామి దేవాలయం నుంచి ప్రారంభించడం జరిగింది. శోభాయాత్ర కుషాయిగూడ, నాగార్జున నగర్ కాలనీ, చక్రిపురం చౌరస్తా, ఈసీఐఎల్, కమలానగర్, రాధిక, ఏఎస్ రావు నగర్, హౌసింగ్ బోర్డ్ తదితర ప్రాంతాల మీదుగా కుషాయిగూడ శివాంజనేయ స్వామి దేవస్థానం కు చేరుకున్నారు. ఈ శ్రీ రామ స్పర్శ అక్షంతలు, అయోధ్య శ్రీ రామ మందిరం చిత్రపటం, మరియు ఆహ్వాన పత్రము, ప్రతి ఇంటింటికి జనవరి 1వ తెదీనుండి 15 వ తారీకు వరకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కుషాయిగూడ నగర్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రతి ఇంటికి అందజేస్తారు . వాటిని భక్తులు తమ కుటుంభలలొ జనవరి 22 వ తేదీన ప్రాణ ప్రతిష్ట రోజున ఆశీర్వచనం కొసం మరియు ఇంటిలో జరిగే శుభకార్యాలలొ వాడుకోవచ్చును. కావున అందరూ రామ భక్తులు పాలుకొని రామ కృాఎపకు పాతృాఎలు కాగలరు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు కుషాయిగూడ నగర్ సంయోజక్ అంజి రెడ్డి, సహ సంయోజక్ చల్ల ప్రభాకర్, అబంటి వెంకట్ చలం, గోపాల్ చారి, కమల్ పంత్,రమేష్ యాదవ్,రామ్ ప్రదీప్, అరుణ్,శ్రీకాంత్, వెంకట్ మహేష్, బ్రాహ్మచారి, నవీన్, పరుశురాం, వీరేష్,సాకేత్ గౌడ్, సురేష్, రాహుల్, అనిల్, కిరణ్, రామ భక్తులు పాల్గొన్నారు,

# క్రికెట్ మ్యాచ్ ఛీటింగ్‌కు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లను ఛీటింగ్ చేసిన ఓ నిందితుడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి,అతనివద్దనుంచి ఓ బ్లూ కలర్ రెడ్‌మి 7రెడ్‌మి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ జాయింట్ కమీషనర్ ఎ.వి. రంగనాథ్ ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....హర్యానా రాష్ట్రంలోని గూర్‌గావ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ రియాజ్ (33) ఫ్రీల్యాన్సర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను తనకు తెలిసిన కంపెనీనుంచి క్రికెట్ మ్యాచ్‌కు సంబంధించిన టిక్కెట్లను తనకు తెలిసిన వారికి అమ్మేవాడు. దీన్నే అవకాశంగా మార్చుకుని, దీనిద్వారా అధికంగా డబ్బులు దండుకోవచ్చనే పథకాన్ని రచించాడని ఆయన చెప్పారు. డబ్బులు పంపిస్తే, తాను క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లను అందజేస్తానని నమ్మించాడు. ఇండియా వర్సెస్ అస్ట్రేలియాలమధ్య ఈ ఏడాది మార్చి,19వ తేదిన విశాఖపట్నంల జరిగిన క్రికెట్ మ్యాచ్‌కు సంబంధించి,నగరానికి చెందిన బాధితుడు నిందితుడి బ్యాంకు ఖాతాకు రూ. 5,26,360ల డబ్బున బదిలీ చేశారు. డబ్బులు ఖాతాలోకి పంపించినప్పటికి,క్రికెట్ మ్యాచ్‌కు సంబంధించిన టిక్కెట్లుమాత్రం చేతికి అందకపోవడంతో తనను నిండా మోసగించినట్లు భావించి,బాధితుడు నగర సైబర్ క్రైమ్ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు వలపన్ని నిందితుడిని అరెస్టుచేసి, అతనివద్దనుంచి ఒక బ్లూ కలర్ రీయల్ మీ రెడ్‌మీ 7మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు జాయింట్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ తెలిపారు. ఈ దాడి కేసు డి.సి.పి.దారా కవిత పర్యవేక్షణలో,ఏ.సి.పి. ఆర్.జి.శివమారుతి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ కె.హరిభూషణ్‌రావు,ఎస్.ఐ.పి. సురేష్,హెచ్.సి. వి. నర్సింగ్‌రావు,పి.సి.జి.గోవిందరావు,బి. రవి శంకర్,జి. వేంకటేశ్,సిహెచ్.రాజేష్‌కుమార్,ఏ.రావు, వి. వంశీల బృందం పాల్గొన్నారు.

# ఉచిత కంటి చికిత్స శిబిరానికి విశేష స్పందన



కాప్రా, మేజర్‌న్యూస్ : ఏఎస్ రావు నగర్ లోని ప్రేమ ఐ కేర్ ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 350 మంది వివిధ ప్రాంతాల నుంచి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో సుమారు 200 మందికి కంటి కేటరాక్ట్ ఆపరేషన్లు చేయవలసి ఉందని డాక్టర్ ఎం ఎస్. మిట్ట తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. త్వరలో వీరికి కేటరాక్ట్ ఆపరేషన్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిజిఓ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణాయాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అల్వాల్‌లోని చారిత్రాత్మకమైన శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్నే బోయిన ఎం.బి. కృష్ణాయాదవ్ కుటుంబ సభ్యులతోకల్సి స్వామివారిని దర్శించుకుని,ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.బి. కృష్ణాయాదవ్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం పాలనలో రాష్ట్ర ప్రజలు,ఉద్యోగులుందరు క్షేమంగా ఉండాలని స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ జే.ఏ.సి.నాయకులు సురేందర్‌రెడ్డి,స్థానిక భక్తులు రాంచందర్‌రావు,దేవస్థాన అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ 33/11 కేవీ ఎస్ ఎస్ నుంచి వచ్చే 11 కేవీ ఆనంద్ నగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీనివాస కాలనీ, సాయిబాబా దేవాలయం (తొర్రూరు రోడ్డు)తో పాటు పరిసర ప్రాంతాలుల్లో, ఎయిర్ ఇండియా రేడియో ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12:30 వరకు జాతీయ రహదారి పనుల నిమిత్తం కరెంట్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

# కంప్యూటర్స్ స్టోర్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ సహారా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ కంప్యూటర్స్ సేల్స్ మరియు సర్వీసెస్ స్టోర్ ను జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షయ స్టోర్ లో ఆధునిక సమాజంలో ఉపయోగకరమైన సాఫ్ట్వేర్ కు సంబంధించిన కంప్యూటర్స్ సేల్స్ మరియు సర్వీసెస్ వివిధ రకాల సామగ్రి అందుబాటులో ఉంటుందని, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం వీణా- విఘ్నేశ్వర్ రావు, మాస్టర్ భరత్ భూషణ్, బీజేపీ మహిళా నాయకులు కవిత రెడ్డి, నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

# అటల్ బీహార్ వాజ్ పేయి 99వ జయంతి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మాజీ ప్రధాని దివంగత అటల్ బీహార్ వాజ్ పేయి 99వ జయంతిని బిజెపి చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బిజేపి ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ మాట్లాడుతూ..స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్పేయి భారతదేశాన్ని బలోపేతం చేయడానికి, అభివృద్ధి చేయడానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవ మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. వాజ్ పేయి చేసిన అభివృద్ధి పనులను లక్షలాది మంది భారతీయుల జీవితాలను ప్రభావితం చేశాయని అన్నారు. భరతమాత వైభవాన్ని తిరిగి తీసుకు రావడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న అటల్ జీ తిరుగులేని సూత్రాలతో దేశంలో సుపరి పాలన అందించారని గుర్తు చేసుకున్నారు. వాజ్‌పేయి తన దృక్పథాన్ని సాకారం చేయడం ద్వారా భారత రాజకీయాలకు కొత్త మార్గాన్ని అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ కార్యదర్శి ఉడుగు వెంకటేశం గౌడ్, నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, దాసోజు బిక్షమాచారి, కాసుల వెంకటేశం, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గోశిత పురుషోత్తం, వనం ధనంజయ, చేకూరి వెంకటేశం, ఎర్ర గణేష్, బండారు మహేందర్ రెడ్డి, నల్ల అంజయ్య, కట్ట కృష్ణ, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, కొండూరు దుర్గయ్య, బాతరాజు గణేష్ , ఎడ్ల మల్లేశం, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న ఆకాంక్షలను నెరవేరుస్తాం

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## చౌటుప్పల్ మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనుల పైన పలు శాఖల అధికారులు, కాంట్రాక్టర్లతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. శాసనసభ్యుడిగా ఎన్నికైన మొదటిసారి మున్సిపల్ సమావేశానికి విచ్చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కౌన్సిలర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజా ప్రతినిధులు అధికారులంతా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీన్ని అమలులో ప్రజా ప్రతినిధులు అధికారులదే కీలకపాత్ర అని చెప్పారు. అధికారులకు కూడా తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న ఆకాంక్షలను నెరవేరుస్తామని తెలియజేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చౌటుప్పల్ మున్సిపాలిటీని తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్ధాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ వుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్ధ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ : ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తర్రపదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్రపదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తర్రపదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# నిప్పుల కొలిమి

నాంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీళ్లు లేక జనం గొంతెండుతోంది. రోళ్లు పగులుతున్నాయి. భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు అతలాకుతలమవుతున్నారు. భద్రాద్రిలో భార్యభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎండవేడిమిని తట్టుకోలేక సూర్యోద్రేకానికి భస్మీపటలమైంది. 1901 నుండి నేటి వరకు ఇంత ఘనం ఎండలు ఎప్పుడూ నమోదు కాలేదని వాతావరణ నివుణులు చెబుతున్నారు. సూర్యుడి ఉగ్రతాపానికి ఉష్ణోగ్రతలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృాఎతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు.

సూర్య



# కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన నాగమణి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలుపుతున్న టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, నల్లగొండ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా సభ్యులు ఉన్నారు.

# నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ




గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలం కోదండరామపురం గ్రామంలోని నిరుపేద అయిన పక్షవాతంతో ఆరోగ్యం క్షీణించిన ఆకారపు లింగయ్యకు క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి బియ్యం నిత్యవసర సరుకులు అందించనైనది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ నిరుపేదలైన ఆరోగ్యం క్షీణించిన పేదలకు లైన్స్ క్లబ్ సేవలందించడం సేవాభావంగా ముందుండి క్లబ్ ఇలా సేవలందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి మట్లాడుతూ నేరేడుచ్లు లైన్స్ క్లబ్ ఇలా నిరుపేదలకు సేవలు అందించడం అభినందనీయం అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, క్లబ్ సభ్యులు జి.రంగారెడ్డి, వి.లక్ష్మారెడ్డి, ఎం.భిక్షం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల పరిధిలోని అన్ని చర్చిలలో యేసుక్రీస్తు జన్మదినంను పుష్కరించుకుని సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డులో గల హెూరేబు పెంతేకొస్తూ ప్రార్ధన మందిరంలో, షిలోహు చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. పెంతేకొస్తూ ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో పెళ్లిపాకల, చింతకుంట్ల, జూనుతల, అజ్మాపురం, పాల్వాయి, ముష్టిపల్లి గ్రామాలలోని చర్చిలల్లో కూడా పాస్టర్ల దైవ వర్తమానంతో క్రీస్తు జన్మదినానికి సంబంధించినటువంటి ప్రవచనాలను తెలుపుతూ ఏసుక్రీస్తు ఈ భూమి మీదికి దేవుని కుమారునిగా పంపబడి భూమి మీద ఉన్నటువంటి పాపుల రక్షణ కోసం జన్మించారని తెలిపారు. అదేవిదంగా అన్ని చర్చిల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలలో పాస్టర్లు సునిల్ కుమార్, దేవకుమార్, యేకుల సామ్యూల్, సాంసన్, పరమేష్, రవికుమార్, దామోదర్, యాదగిరి, స్టిఫెన్, యేకుల సురేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలి

## రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రజా పాలనను ప్రజల వద్దకు తీసుకువెళ్లేలా ఆర్ఎంపీ డాక్టర్లు కృషి చేయాలని రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం అద్దంకి బైపాస్ మిర్యాలగూడ రోడ్డులో గల గ్రామీణ సుశృత వైద్యుల సంఘ భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సుశృత గ్రామీణ వైద్యుల సంఘం 17వ వార్షికోత్సవ మహాసభకు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన రావడానికి మద్దతు ఇచ్చిన ఆర్ఎంపీ డాక్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్ల ప్రాముఖ్యము గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైనది అన్నారు. గ్రామీణ ప్రజలకు సకాలంలో వైద్యం అందించడంతోపాటు ముఖ్యంగా డెలివరీలు, పాముకాటు, తీవ్ర జరాల బారిన పాడిన రోగులకు ప్రధమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రులకు సిఫారసు చేస్తారు. అలాంటి వారిని గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు. అందుకోసం ఆర్ఎంపీల సమస్యల పరిష్కారం బాధ్యత తనే స్వీకరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ సంస్థ వైద్య సంఘు భవన పునర్నిర్మాణ పనులు పూర్తి చేయిస్తానని అందుకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన అన్నారు. అంతేగాక రిటైర్డ్ ఆర్ఎంపీలకు పదివేల స్టైన్డు హెల్త్ కార్డు ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన మా ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాన్ని ప్రవేశపెట్టి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఈ చదవకాశాన్ని ఉపయోగించుకొని మహిళలు గుడికి, బడికి, బజారుకు తమ సొంత గ్రామాలకు ప్రయాణించి ఆనందం వ్యక్తం



చేస్తున్నారని ఆయన వెల్లడించారు. అదేకాక ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంచి పేద ప్రజలకు వైద్యం అందేలా తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఇందిరమ్మ రాజ్యంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ఆరోగ్యశ్రీ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మొదలగు పథకాలను సంపూర్ణంగా అందిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 28 నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరిస్తామని, మా ప్రభుత్వము రచ్చబండ పెట్టి ప్రజలకు పథకాలను అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నల్లగొండని నా యొక్క సొంత ఇల్లులా భావిస్తున్నానని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరము గ్రామీణ సుస్త్ర వైద్యుల సంఘం ప్రతినిధులు మంత్రిని శాలువా మెమెంటులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి గోగిరెడ్డి నరసింహారెడ్డి, రాష్ట్ర ప్రతినిధులు నేతి రాజేశ్వరరావు, పొనుగోటి హనుమంతరావు, దాసోజు సత్యనారాయణ చారి పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరాముడి అక్షింతల ఊరేగింపు



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడకు చేరుకున్న అయోధ్య శ్రీరాముడి అక్షింతల ఊరేగింపు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గుడిబండ భక్త బృందం, గుడిబండ సర్పంచ్ అలివేలు మంగమ్మ, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మయ్య, రాధాకృష్ణ, రామకృష్ణారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

**నకిరేకల్ :** అయోధ్య రాముని అక్షింతలు నకిరేకల్ పట్టణంలోని అన్ని వాడల పంపిణి చేయనున్నారు. పంపిణీ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్‌లోని గీతా మందిరంకు చేరుకున్న రాముని అక్షింతలు అక్కడి నుండి స్థానిక భగవద్గీతా ప్రచార మండలి మహిళలు సోమవారం నకిరేకల్ పట్టణ పుర వీదుల గుండా కొళాటాల మద్య డప్పు వాయిద్యాలతో ఉరేగింపుగా వ్యవసాయ మార్కెట్ వద్ద శ్రీ ఆజనేయ స్వామి గుడికి చేర్చారు. జనవరి 1వ తేది నుండి 15 వరకు రాముని అక్షింతలు ప్రతి ఇంటికి కమిటి ఆద్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు బ్రహ్మదేవర రవిశంకర్, గోలి రాజశేఖర్, అమరేంధర్, ఉయ్యాల శ్రీనివాస్, సత్యవతి, వసంత, రాములోరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.



# శ్రీరామ అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనం






యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అధ్యయనోత్సవాల్లో భాగంగా సోమవారం నరసింహుడు శ్రీరామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామా అవతారంలో ప్రధాన ఆలయ తిరువీధుల్లో స్వామివారు ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. మరోవైపు ఆలయ అర్చకులు స్వామివారిని శ్రీరామా అలంకారంలో చూడము చ్చటగా తీర్చిదిద్ధారు. ప్రత్యేకమైన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. లోక కల్యాణం కోసం స్వామివారు శ్రీరామా ఎత్తారని అర్చకులు తెలిపారు. వారుస సెలవులు కావడంతో స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం. ఆలయ పరిసర ప్రాంతాలలో కిక్కిరిసిపోయిన భక్తులు ధర్మ దర్శనానికి 3 గంటలు ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పడుతుంది. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 74,94,698.